TGTEL/26/A0372

మన

# మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 63 బుధవారం, ఏప్రిల్ 01, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

### తెలంగాణకు కేంద్రం సూపర్ న్యూస్

## ప్రత్యేక నిధులు విడుదల గ్రామాలకు పండుగే

**హైదరాబాద్ :**తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం భారీ గుడ్ న్యూస్ అందించింది. రాష్ట్రంలోని గ్రామాలకు ప్రత్యేక గ్రాంట్లు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ఆరు రాష్ట్రాలకు కేంద్రం రూ.1500 కోట్లకుపైగా గ్రాంట్లు రిలీజ్ చేసింది. ఇందులో తెలంగాణలోని పంచాయతీ రాజ్ సంస్థలకు రూ.247.94 కోట్ల అన్ టైడ్ గ్రాంట్స్ కేటాయించారు. ఈ నిధులు రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలకు ఉపయోగించనున్నారు. గ్రామాల్లో రోడ్లు, నీళ్లు, విద్యుత్, పారిశుద్ధ్యం లాంటి మౌలిక సదుపాయాలు ఆ నిధులతో కల్పించనున్నారు. రాష్ట్రంలోని 12600 గ్రామ పంచాయతీలకు వీటిని వినియోగించనున్నారు.కేంద్రం కొత్త నిబంధనఉద్యోగుల జీతాలకు కాకుండా పంచాయతీల్లో అభివృద్ధి పనులకు మాత్రమే ఈ నిధులు ఉపయోగించాలని కేంద్రం నిబంధన విధించింది. ఆ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెట్టనున్నాయి. గ్రాంట్ల విడుదలకు సంబంధించి కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలి విడత గ్రాంట్స్‌ను ఇప్పుడు విడుదల చేసింది. ఈ గ్రాంట్స్‌ను గ్రామ సభ ఆమోదంతో ఖర్చు చేయాల్సి



ఉంటుంది. మురుగు కాల్వల మరమ్మత్తులు, రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, శ్మశాన వాటికల నిర్మాణం వంటి పనులకు ఉపయోగించనున్నారు. సిబ్బంది జీతాలు, ఆఫీసుల ఖర్చులకు వీటిని ఉపయోగించకూడదు. ఈ నిధులను కేంద్రం నేరుగా స్థానిక సంస్థల అకౌంట్లలో జమ చేయనుంది.ప్రతీ రూపాయి ఆడిట్‌నిధులు అక్రమదారి పట్టకుండా కేంద్రం కఠిన నిబంధలను తీసుకొచ్చింది. ప్రతీ రూపాయి ఆడిట్ చేయాలి. అలాగే ఆన్‌లైన్‌లో గ్రామ పంచాయతీలు తమ అభివృద్ధి కార్యక్రమాల గురించి నమోదు చేయాలి. ఇక ప్రభుత్వం ఈ నిధులను గ్రామ పంచాయితీలకు బదిలీ చేసి పనులు వేగంగా పూర్తయ్యేలా చేయాలి. అయితే తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు ముగిడయంతో సర్పంచ్‌లు బాధ్యతలు చేపట్టారు. అప్పటివరకు ఉన్న రెండేళ్ల ప్రత్యేక అధికారుల పాలన ముగిసింది. సర్పంచ్‌లు రావడంతో గ్రామాల్లోని అభివృద్ధి పనుల్లో వేగం పుంజుకుంది.

## ఎల్డీఎఫ్ గెలుపును కోరుకుంటున్న మోదీ.

**కన్నూరు:** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించా రు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎ ఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుం టున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్ కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూ రులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. రెండు సిద్ధాంతాల మధ్య పోరుఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. శబరిమలపై ఎందుకు మౌనంప్రధానమంత్రి



ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.


## ప్రపంచ మార్కెట్‌లో విశ్వసనీయ సెమీకండక్టర్ సప్లయర్‌గా భారత్

**న్యూ ఢిల్లీ :**దేశంలోని ప్రతి ఉత్పత్తి రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా గత బడ్జెట్లో తాము సెమీకండక్టర్ మిషన్ 2ను ప్రారంభించామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గుజరాత్‌లోని సనంద్‌లో కైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపచం సెమీకండక్టర్ సప్లై చైన్‌లో ఒక భారతీయ కంపెనీ చేరడం చాలా గర్వకారణమని అన్నారు.ప్రపంచ మార్కెట్లో విశ్వసనీయ సెమీకండక్టర్ సరఫరాదారుగా భారత్? తన పాత్రను బలోపేతం చేసుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కొవిడ్?-19 మహమ్మారి సమయంలో సరఫరా గొలుసులో అంతరాయం ఏర్పడినప్పుడు, భారత్ సెమీకండక్టర్ తయారీకి కేంద్రంగా మారాలని మా ప్రభుత్వం నిర్ణయించుకుంది. అందుకే భారత్? 2021లో సెమీకండక్టర్ మిషన్?ను ప్రారంభించిందని ఆయన అన్నారు. అయితే ఇది కేవలం ఒక పారిశ్రామిక విధానం మాత్రమే కాదని, భారతదేశ ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. 21వ శతాబ్దపు మార్పులకు భారత్ కేవలం ఒక సాక్షిగా కాకుండా, ఆ మార్పునకు నాయకత్వం వహించే సంకల్పంతో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు.కైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్ విశేషాలుమంగళవారం గుజరాత్‌లోని సనంద్‌లో కైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. మైక్రాన్ ప్లాంట్ తర్వాత దేశంలో అందుబాటులోకి వచ్చిన రెండో అతిపెద్ద సెమీకండక్టర్ యూనిట్ ఇదే కావడం విశేషం. సుమారు రూ.3,300 కోట్ల పెట్టుబడితో నిర్మించిన ఈ ప్లాంట్, చిప్‌ల తయారీలో భారతదేశాన్ని స్వావలంబన దిశగా నడిపించనుంది. ఇక్కడ ప్రధానంగా అడ్వాన్స్‌డ్ ఇంటెలిజెంట్ పవర్ మాడ్యూల్స్-'ఐపీఎం'లను తయారు



చేస్తారు. ఎలక్ట్రిక్ వాహనాలు, పారిశ్రామిక మోటార్ డ్రైవ్‌లు, గృహోపకరణాల్లో విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నియంత్రించడానికి ఈ ఐపీఎంలు ఎంతో కీలకం. ఆటోమోటివ్, ఇండస్ట్రియల్ అప్లికేషన్లకు అవసరమైన కాంపాక్ట్, రిలయబుల్ పవర్ స్విచింగ్ సెమీకండక్టర్లను ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి చేయనున్నారు. అన్ని దశలు పూర్తయిన తర్వాత ఈ ప్లాంట్ నుంచి రోజుకు 63.3 లక్షల యూనిట్ల ఉత్పత్తి జరగనుంది. భారత చిప్ ఎకోసిస్టమ్‌లో ఉన్న అంతరాన్ని పూరించడమే కాకుండా, ప్రపంచ సెమీకండక్టర్ మార్కెట్‌లో భారత్ కీలక శక్తిగా ఎదగడానికి ఈ ప్లాంట్ దోహదపడనుంది.

### మా దగ్గర చమురు కొనండి- లేదంటే హర్మూజ్ జలసంధిని దాటి తెచ్చుకోండి



**అమెరికా:** పశ్చిమాసియాలో యుద్ధం ముదురుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. హర్మూజ్ జలస ంధి విషయంలో మిత్రదేశాలపై మండి పడ్డారు. ఇరాన్‌పై దాడుల్లో అమెరికాకు సహాయం చేయని దేశాలకు రెండు ఆప్షన్లు ఇచ్చారు. ఇరాన్‌ను నిర్వీర్యం చేయడంలో పాలుపంచు కోవ డానికి నిరాకరించిన దేశాలు అమెరికా నుంచి చమురును కొనుగోలు చేయాలని, లేదంటే హర్మూజ్ జలసంధి దాటి చమురు తెచ్చుకోవాలని సూచించారు. ఈ మేరకు ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ పెట్టారు.

### తెలంగాణలో

## చికెన్ షాపులు బంద్

**హైదరాబాద్:** చికెన్ ప్రియులకు ఇది గుండె పలిగే వార్తే. రాష్ట్రంలో ఈ రోజు నుంచి చికెన్ దుకాణాలు మూతపడ నున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు రిటైల్ షాపులకు కమీషన్ తగ్గించాయని వెంటనే వాటిని పెంచాలని డిమాండ్ చేస్తూ అప్పటివరకు దుకాణాలు మూసివే యాలని చికెన్ షాపుల అసోసియేషన్ నిర్ణయించింది. తమకు న్యాయం చేయాలంటూ మహాధర్నాకు పిలుపునిచ్చా రు. కిలో చికెన్‌పై ప్రస్తుతం ఇస్తున్న మార్జిన్‌ను రూ. 26ను రూ.30 వరకు పెంచాలన్నది వారి ప్రధాన డిమాండ్. దీనికోసమే రేపటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా చికెన్ షాప్‌ల బంద్ చేపట్టాలని నిర్ణయించారు. హైదరాబాద్‌లోని తార్నాకలో ఏర్పాటు చేసిన రాష్ట్ర చిల్లర దుకాణాల యజమానుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.పౌల్ట్రీ కంపెనీలు స్పందించాలి : రోజురోజుకు పెరుగుతున్న



అద్దెలు, కూలీల జీతాలు, విద్యుత్తు బిల్లులు, రవాణా ఛార్జీల నిర్వహణ భారంగా పరిణమి స్తున్న నేపథ్యంలో కంపెనీలు చెల్లించే మార్జిన్ న్యాయబద్ధంగా లేదని, తమకు నష్టాలే మిగులుతున్నాయని అసోసియేషన్ ఆక్షేపించి ంది. ఉదయం 9 గంటల నుంచి దుకాణాలు బంద్ చేసి ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేయబోతున్నట్లు సభ్యులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, పౌల్ట్రీ కంపెనీలు స్పందించాలని తెలంగాణ రాష్ట్ర చిల్లర దుకా ణాల యజమానుల సంఘం డిమాండ్ చేసింది.

## ఏపీ రాజధానిగా 'అమరావతి'

### విభజన చట్ట సవరణకు కేంద్రం సిద్ధం!



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని విష యంలో గత కొన్నేళ్లుగా సాగుతున్న సందిగ్ధతకు కేంద్ర ప్రభుత్వం ముగింపు పలకబోతోంది. అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక మరియు అధికారిక రాజధానిగా ఖరారు చేస్తూ, దానికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు 'ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లు-2026'ను రేపు లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. మార్చి 28న ఏపీ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని గౌరవిస్తూ కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. దీనివల్ల అమరావతి ఇక కేవలం ఒక నగరం మాత్రమే కాదు, దేశ చట్టం గుర్తించిన ఆంధ్రుల రాజధానిగా మారబోతోంది.2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు, పదేళ్ల పాటు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా ఉంచాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆ గడువు ఇప్పటికే ముగియడంతో, ఏపీకి సొంత రాజధానిపై స్పష్టమైన చట్టం అవసరమైంది. పాత చట్టంలోని సాంకేతిక లోపాలను సవరిస్తూ, ఇకపై ఆంధ్రప్రదేశ్ రాజధాని 'అమరావతి' అని కేంద్రం స్పష్టంగా చట్టంలో చేర్చనుంది. దీనివల్ల భవిష్యత్తులో రాజకీయ మార్పులు వచ్చినా, రాజధానిని మార్చే అవకాశం ఉండదు. ఇది అమరావతికి ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది.ఈ బిల్లుపై రేపు లోక్‌సభలో సుమారు గంట పాటు చర్చ జరగనుంది. అక్కడ ఆమోదం పొందిన వెంటనే, ఈ బిల్లును రాజ్యసభకు పంపిస్తారు. రేపు లేదా ఎల్లుండి కల్లా రాజ్యసభలో కూడా ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ చట్టం అమలులోకి వస్తే, అమరావతికి రాజ్యాంగబద్ధమైన గుర్తింపు లభిస్తుంది. దీనివల్ల గత కొన్నేళ్లుగా రాజధానిపై ఉన్న అయోమయం పూర్తిగా తొలగిపోయి, రాష్ట్ర అభివృద్ధికి కొత్త బాటలు పడతాయని భావిస్తున్నారు.ముఖ్యంగా, రాజధాని విషయంలో స్పష్టత లేకపోవడంతో ఇప్పటివరకు వెనకడుగు వేసిన అంతర్జాతీయ కంపెనీలు, భారీ పరిశ్రమలు ఇప్పుడు ఏపీకి వచ్చే అవకాశం ఉంది. కేంద్రమే నేరుగా చట్ట సవరణ చేస్తుండటంతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరుగుతుంది. ఫలితంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడటమే కాకుండా, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక భవిష్యత్తుకు ఈ బిల్లు ఒక గొప్ప మలుపు కానుంది.

## ఆస్పత్రి నుంచి సోనియాగాంధీ డిశ్చార్జ్



**న్యూ ఢిల్లీ :**కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియాగాంధీ వారంరో జుల తర్వాత ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు దిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రి వైద్యులు ఓ ప్రకటన చేశారు. ఈనెల 24న రాత్రి పదిన్నర గంటల ప్రాంతంలో జ్వరంతో ఆస్పత్రిలో చేరిన సోనియా ఏడు రోజులపాటు చికిత్స పొందారు. ప్రస్తుతం సోనియా కోలుకో వడంతో డిశార్చ్ చేశారు.గత మార్చి 24 రాత్రి 10:30 గటంల సమయంలో జ్వరంతో సోనియా గాంధీ సర్ గంగా రామ్ ఆసుపత్రి లో చేరారు. వైద్యుల బృందం సమగ్ర పరీక్షలు నిర్వహించగా, ఆమెకు సిస్టమిక్ ఇన్‌ఫెక్షన్ ఉన్నట్లు నిర్ధరించారు. అనంతరం యాంటీబ యాటిక్స్‌తో చికిత్స ఇవ్వడం ప్రారంభించారు. సోనియా గాంధీ అనారోగ్యానికి వాతావరణ మార్పులు, దిల్లీ కాలుష్యం ప్రధాన కారణమని వైద్యులు వెల్లడించారు. ఛాతీలో బిగుతు, స్వల్ప శ్వాసకోశ సమస్యలతో సోనియా ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రిలో వైద్యులు పర్యవేక్షణలో ఉంచారు.ఆరోగ్యం మెరుగుపడ టంతో డిశ్చార్జ్‌సోనియా గాంధీకి సిస్టమిక్ ఇన్‌ఫెక్షన్‌కు యాంటీబయాటిక్స్‌తో చికిత్స అందించారని ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూప్ తెలిపారు. డాక్టర్ డీఎస్ రాణా, డాక్టర్ ఎస్ నంది, డాక్టర్ అరూప్ బాసు పర్యవేక్షణలో చికిత్స అందించినట్లు చెప్పారు. చికిత్సకు సోని యా మంచి స్పందన చూపడంతో ఆరోగ్యం మెరుగుపడిందని వైద్యులు వెల్లడించారు. దీంతో మంగళవారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు పేర్కొన్నారు. మొత్తంగా, సోనియా ఆరోగ్యం స్థిరంగా ఉండటంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ తదుపరి చికిత్స కొనసాగించనున్నారు.అస్తమాతో బాధప డుతున్న సోనియాసోనియా గాంధీ కొంతకాల ంగా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. బ్రాంకియల్ అస్తమాతో బాధపడుతున్నారు. విదేశాలకు కూడా వెళ్లారు. దిల్లీలో కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటారు.ప్రదేశ్‌లో పర్యటిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఆరోగ్యం క్షీణించింది. అక్కడే శిమ్లా ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. 2022 సెప్టెంబర్‌లో ఆమె చికిత్స కోసం

## జులై నాటికి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని

### సీఎం చంద్రబాబు కీలక ప్రకటన!



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా 'సం జీవని' ప్రాజెక్టును జులై నెల నాటికి పూర్తిస్థా యిలో అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఈ ప్రాజెక్టుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల ఆరోగ్యం విషయంలో అందరూ ఒక ఉద్యమంలా పనిచేయాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవు తుందని ఆయన పిలుపుని చ్చారు.ప్రస్తుతం చిత్తూరు జిల్లా కుప్పం నియోజ కవర్గంలోని నారావారిపల్లెలో ఈ సంజీవని ప్రాజెక్టు విజయ వంతంగా కొనసాగుతోంది. ఇదే నమూనాను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఏప్రిల్ నెల నుండి ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు మరియు వైద్యాధికారులు నేరుగా ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. వచ్చే ఏడాది కాలంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 56.40 లక్షల మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిం చాలని అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం తీసుకురావడానికి ప్రతి నెలా నాలుగో శనివారం నాడు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్‌మెంట్' పేరుతో గ్రామసభలు, ఉచిత హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను మరింత దగ్గర చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన వెల్లడించారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించేలా ఈ ప్రాజెక్టును రూపొందించారు.

# జవహర్ నవోదయ విద్యాలయం తొలి వార్షికోత్సవం

**విద్యా, సాంస్కృతిక ప్రతిభల సమ్మేళనం**
**జవహర్ నవోదయ విద్యాలయ ఇంచార్జ్ ఉ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్**






**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మార్చి 31**
మేడ్చల్ జిల్లాలోని జవహర్ నవోదయ విద్యాలయంలో తొలి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం ఆ ప్రాంత విద్యా రంగానికి ఒక ముఖ్య ఘట్టంగా నిలిచింది. గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో 2025 నవంబర్‌లో స్థానిక ఎం.పీ.డి.ఓ కార్యాలయంలో ప్రారంభమైన ఈ విద్యాలయం, తక్కువ కాలంలోనే విద్యా మరియు సాంస్కృతిక రంగాల్లో ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతోంది. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అసిస్టెంట్ ఇంజనీర్లు జగపతి, శ్రీకాంత్, ఎం.ఇ.ఓ వెంకట్ రామిరెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు. వారి చేతుల మీదుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. అకాడెమిక్ విభాగంలో మాస్టర్ గ్రీష్మంత్, అభినవ్, స్నేహిత్‌లు ప్రతిభ కనబరిచి పురస్కారాలు అందుకోగా, మొత్తం విద్యార్థుల్లో ఉత్తములుగా నిలిచిన మాస్టర్ త్రిభువన్ మరియు కుమారి తన్విజ ప్రత్యేక ప్రశంసలు పొందారు. ఈ పురస్కారాలు ఇతర విద్యార్థులకు కూడా ప్రేరణగా నిలిచాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మొత్తం 38 మంది విద్యార్థులు పాల్గొని సుమారు 23 ప్రదర్శనలు ఇచ్చారు. చాణక్య, కృష్ణ, శ్రీకృష్ణదేవరాయలు, ద్రౌపది వంటి చారిత్రక, పౌరాణిక పాత్రలపై ఏకపాత్రాభినయాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అదేవిధంగా దేశభక్తి, సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబించే నాటికలు, నృత్యాలు ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ శ్రీ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, "విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి సరైన మార్గదర్శకత్వం అందిస్తే వారు భవిష్యత్తులో గొప్ప స్థానాలను అందుకుంటారు" అని అన్నారు. ఈ వార్షికోత్సవం ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరగడమే కాకుండా, పాఠశాల అభివృద్ధికి దోహదపడే వాతావరణం ఏర్పడిందని నిర్వాహకులు తెలిపారు.

# శేరిలింగంపల్లిలో చలివేంద్రం ప్రారంభం

**- బాటసారుల దాహార్తి తీర్చడమే లక్ష్యం**




**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ మార్చి 31:**
మండుతున్న ఎండలు వేళ బాటసారుల దాహార్తిని తీర్చేందుకు శేరిలింగంపల్లి ఆదర్శనగర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ప్రారంభించారు. గుణశేఖర్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.
ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం గొప్ప కార్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈ చలివేంద్రం స్థానిక ప్రజలకు మరియు బాటసారులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# మచిలీపట్నంలో ముక్కు పచ్చ లారని చిన్నపిల్లల పై అత్యాచార ప్రయత్న కామందుడు

**- మానవ హక్కుల ఆర్గనైజేషన్ ను ఆశ్రయించిన బాధితులు!**
**- మీడియా సమక్షంలో మాట్లాడుతున్న!**
**- మానవ హక్కుల ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా మహిళా చైర్ పర్సన్ అమ్మిరెడ్డి రజని!**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ మచిలీపట్నం న్యూస్,ఏప్రిల్.1**
మచిలీపట్నం లో ముక్కు పచ్చలరాలనీ చిన్న పిల్లల మీద జరుగుతున్న అరాచకాలు. ఇనకుదురుపేట కు చెందిన 6-సంవత్సరాల పాపపై 45,సంవత్సరాల ముస్లిం ఖలీమ్ అనే వ్యక్తి పాపపై అత్యాచారం చేయబోయిన విషయం వెలుగులోకి వచ్చినచి పాప తల్లిదండ్రులు మానవ హక్కుల ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా జాతీయ మహిళా చైర్మన్ డా"అమ్మిరెడ్డి రజని నీ ఆశ్రయించారు. ఆమె వెంటనే విషయం తెలుసుకొని ఆ ఆరేళ్ల చిన్నారి తో మాట్లాడితే ఆ పాప కలీం చేసిన పనులు వివరం గా చెప్పినది. డా"అమ్మి రెడ్డి రజిని ఇనుకుదురు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడి మీడియా వాళ్లకు సమాచారం ఇచ్చి నేరుగా స్టేషన్ కు వెళ్లి పాప తల్లిదండ్రుల తో స్టేట్మెంట్ ఇచ్చి ఫోక్స్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేయించారు. పోలీస్ వారు వెంటనే స్పందించి స్టేట్మెంట్ తీసుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధిత కుటుంబం ఎస్సీ వర్గానికి చెందిన వారు. ఆ కుటుంబానికి అండగా డాక్టర్ అమిరెడ్డి రజిని ఉంటానని మీడియా రూపకంగా తెలిపినారు పోలీస్ డిపార్ట్మెంట్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# కొత్తగూడ శ్మశాన వాటిక వద్ద ఉద్రిక్తత

**శ్మశాన వాటిక తొలగింపును అడ్డుకుంటున్న స్థానికులు**
**హైడ్రా, పోలీసులతో వాగ్వాదం**
**కొండాపూర్ మన మహాతి న్యూస్ మార్చి 31 :**



పూర్వికుల జ్ఞాపకాలను ఎలా చెరిపేస్తారంటూ కొత్తగూడ గ్రామస్థులు హిందూ శ్మశాన వాటికి వద్ద ఆందోళనకు దిగారు. రోడ్డు విస్తరణలో భాగంగా కొత్తగూడ శ్మశాన వాటిక తొలగింపు కోసం జీహెచ్ఎంసీ, హైడ్రా బృందాలు పోలీస్ బందోబస్తు తో కూల్చివేతకు రంగం సిద్ధం చేసుకుంది. సమాచారం అందుకున్న గ్రామస్థులు శ్మశాన వాటిక వద్దకు చేసుకుని పూర్వికుల జ్ఞాపకాలను ఎలా తొలగిస్తారంటూ ఆందోళనకు దిగారు. శ్మశాన వాటికను తలగించవద్దంటూ వేడుకుంటున్నారు. కుటుంబీకులకు శ్మశానం దేవాలయంతో సమానమేనని, పూర్వికుల సమాధులను ఎలా కులుస్తారంటూ అడ్డుకుంటున్నారు

# సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు కంభంపాటి రామ్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

**- తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లభనేని గిరిబాబు(ఎన్నారై)!**



**మనమహాదీ ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.1**
తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుంచి పార్టీలో నిరంతరం సేవలందిస్తున్న సీనియర్ నాయకులు,మాజీ రాజ్యసభ సభ్యులు కంభంపాటి రామమోహనరావు ని తిరువూరు తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లభనేని గిరిబాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తో గడిపిన మధురస్మృతులను ఆయన స్మరించుకున్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో తన రాజకీయ ప్రయాణం,ప్రముఖ మీడియా సంస్థ ఈనాడు పత్రిక అధినేత రామోజీ రావు తో ఉన్న అనుబంధం గురించి ఆసక్తికర అంశాలను పంచుకున్నారు. అదేవిధంగా యువనాయకుడు నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ మూడో తరం నాయకత్వం ముందుకు సాగుతోందనే విషయంపై విస్తృతంగా చర్చ జరిగింది. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ మరింత బలపడే దిశగా పనిచేయాలని .కార్యక్రమాలపై స్నేహపూర్వక వాతావరణంలో పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను మరింత బలముగా ముందుకు తీసుకువెళ్లాలని అభిప్రాయాలు పంచుకున్నారు.

# పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి ఎన్ నాయక్.



**హనుమకొండ జిల్లా మార్చి 31 మహతి న్యూస్ ప్రతినిధి :-**
ఈరోజు సీనియర్ వర్కర్ సరళ రిటైర్మెంట్ ఫంక్షన్ బాలుర వసతి గృహము కాజీపేట యందు జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ ఏ బి సి డి ఓ హనుమకొండ , శంకర్ హెచ్ డబ్ల్యు ఓ ఖాజీపేట్, ప్రిన్స్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం, ఫ్రాన్సిస్ హెచ్ఎం, సీనియర్ జర్నలిస్టు శ్రావణ్ నాయక్ పాల్గొని సరళ కి బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించినారు.

# ఏ.కొండూరు తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా

**- గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇస్తామని ప్రకటించిన!**
**- చంద్రబాబు తక్షణమే హామీలు నెరవేర్చాలి - దోనపూడి శంకర్ డిమాండ్స్!**




**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్,ఏప్రిల్.1**
ఏ.కొండూరు ఎమ్మార్వో కార్యాలయం వద్ద సీపీఐ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దోనెపూడి శంకర్. గ్రామాల్లో 3.సెంట్లు,పట్టణాల్లో 2. సెంట్లు ఇస్తామని ప్రకటించిన చంద్రబాబు. తూతూ మంత్రంగా నిన్న ఇచ్చిన టిడ్కో గ్రహాలు. ఎన్టీఆర్ జిల్లాలో 15.వేలకు పైగా టిడ్కో గృహాలుంటే 2,850 ఇళ్లను మాత్రమే అది కూడా విజయవాడలో ఇచ్చారు. తిరువూరు,జగ్గయ్యపేట, నందిగామలో ఎక్కడ ఒక్క ఇల్లు ఇవ్వలేదు. ఇళ్ళు ఇవ్వనేలేదు లబ్ధిదారులకు బ్యాంకర్స్ ఈఎంఐ కట్టాలంటూ ఒత్తిడి చేస్తున్నారు. ఉగాది నాటికి 5.లక్షలు ఇళ్ళు నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు ఇస్తామని జీఏ జారీ చేసిన కూటమి ప్రభుత్వం. పేదలకు వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ రెవెన్యూ కార్యాలయంలో అర్జీలు అందజేత. రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేసి లక్షలాదిమందితో కలిసి రాష్ట్ర రాజధానిలోనే పోరాడుతాం అని దోనెపూడి శంకర్ హెచ్చరించారు.

# పదవి విరమణ శుభాకాంక్షలు టీ ఎస్ యూ టి ఎఫ్ పాల్వంచ శాఖ

**మన మహతి న్యూస్ పాల్వంచ**




సోమవారం.పాల్వంచ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమ్ముగూడెం నందు పనిచేస్తూ సోమవారం "పదవి విరమణ" చేసిన షేక్ మోహమ్మద్ మౌలాభి సహాయ ఉపాధ్యాయురాలు (తెలుగు)కు పదవి విరమణ అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు టీ ఎస్ యూ టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వరరావు, యాకూబ్ పాషా, పాల్వంచ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు, జి హరిసింగ్, మహిళా ఉపాధ్యాయురాలు సత్యశ్రీ , సీనియర్ నాయకులు బి జనకిరాములు, పద్మలత, ఐటిడిఎ విభాగం సమన్వయకర్త తేజావత్ బాలు, పాల్వంచ మండల మహిళా విభాగం సువర్ణలత, మంజుల, అస్మా,శ్యామల మరియు ఎన్ శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ ఎన్పిడిసిఎల్ యాదవ నగర్ హనుమకొండ యూనిట్ లో క్యాజువల్ కట్టర్ గా పనిచేస్తున్న గాదె పున్నంచందర్ కరెంట్ షాక్ తో మృతి.





**హనుమకొండ జిల్లా మార్చ్ 31 మహతి న్యూస్ ప్రతినిధి:-**
గ్రేటర్ వరంగల్ హనుమకొండ ఎన్ పి డి సి ఎల్ యాదవ నగర్ హనుమకొండ యాదవ్ నగర్ యూనిట్ లో క్యాజువల్ కట్టర్ గా పనిచేస్తున్న గాదే పున్నం చందర్ కరెంట్ షాక్ తో మృతి శ్రీనివాసరావు హాస్పిటల్ లో మృతి చెందడం జరిగింది. విద్యుత్ ఉద్యోగస్తుల వల్ల నిన్న బీసీ కాలనీలో సాక్స్ సర్క్యూట్ వల్ల మరణించడం జరిగింది కావున నక్కలగుట్ట లోని విద్యుత్ భవన్ ముందు పున్నం మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన.సోమవారం హనుమకొండ గుండ్లసింగారం బీసీ కాలనీ వద్ద మరమ్మతుల పేరుతో విద్యుత్ సరఫరా అవుతున్న పోల్ ఎక్కించిన అధికారులు.కరెంట్ షాక్ వల్ల కిందపడి తలకు తీవ్ర గాయాలు. నగరంలోని ఒక హాస్పిటల్లో అడ్మిట్ చేసి చేతులు దులుపేసుకున్న అధికారులు. వీరి కుటుంబానికి ప్రభుత్వము భార్యకు ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నుండి వీరి కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సాయం అందించాలని వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మరియు పున్నం చందర్ చావుకు కారణం అయిన వారిని సస్పెండ్ చేయాలని మరియు వదిలేదే లేదని వారి కుటుంబానికి నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు..

## జాతీయ స్థాయిలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కొత్తగూడెం విద్యార్థుల ప్రతిభ -- క్రీడల్లో విజయ ఢంకా




**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
మార్చి 13, 14, 15 తేదీలలో కేరళ రాష్ట్రం, కొల్లంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఆటల పోటీలు (ఆల్ ఇండియా సౌత్ జోన్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025-26)లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గవర్నమెంట్ పాలిటెక్నిక్, కొత్తగూడెం విద్యార్థులు ప్రతిభ కనబరిచి విశిష్ట విజయాలను సాధించారు.ఈ పోటీలలో బాలుర బ్యాడ్మింటన్ విభాగంలో రిషిక్ తకూర్, రుత్విక్ (ఈఈఈ 3వ సంవత్సరం) జట్టు 3వ స్థానం సాధించారు. బాలుర టేబుల్ టెన్నిస్‌లో రిషిక్ తకూర్, కార్తిక్, అభిరామ్ (ఈఈఈ 3వ సంవత్సరం) జట్టు 4వ స్థానాన్ని పొందింది. అలాగే డిస్కస్ త్రో విభాగంలో దీక్షిత్ (ఈఈఈ 2వ సంవత్సరం) పాల్గొని ప్రతిభ చాటాడు.ఈ విజయాలతో విద్యార్థులు తెలంగాణ రాష్ట్రానికి కీర్తి తెచ్చారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను మరియు పీడీ కృష్ణారావును ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్‌తో పాటు అన్ని విభాగాధిపతులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## ఫ్లెక్సీలను తొలగించండి -- పర్యావరణాన్ని కాపాడండి: యెర్రా కామేష్



**మన మహతి న్యూస్ -- కొత్తగూడెం**
కొత్తగూడెం నియోజకవర్గంలో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కోరారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ, జాతీయ రహదారుల సెంటర్ పోల్స్‌పై అడ్డగోలుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ప్రమాదాలకు దారితీస్తోందని, ప్లాస్టిక్ ఫ్లెక్సీలు పర్యావరణానికి హాని కలిగిస్తున్నాయని అన్నారు. అనుమతులు లేకుండా హోర్డింగులు ఏర్పాటు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే మున్సిపల్, పంచాయితీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అనుమతులకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున రావు, మలోత్ వీరు నాయక్, నాగుల రవికుమార్, కొండా విజయభాస్కర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.


## ఎంఎస్ఎస్ కాచనపల్లి లో 5వ తరగతి బాలికలకు తుది శారీరక దారుఢ్య పరీక్షలు



**మన మహతి న్యూస్ ఇల్లందు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం ఎంఎస్ఎస్ కాచనపల్లి పాఠశాలలో ఐదవ తరగతి అడ్మిషన్ల కోసం తుది శారీరక దారుఢ్య (బ్యాటరీ టెస్ట్) నిర్వహించారు. ఈ ఎంపికల ప్రక్రియను ఖమ్మం ఏసీఎంఓ బి.రాములు ట్రైబల్ వెల్ఫేర్ ఐటిడిఎ భద్రాచలం స్పోర్ట్స్ ఆఫీసర్ బి. గోపాలరావు, జెండా ఊపి ప్రారంభించారు.ఈ తుది బ్యాటరీ టెస్ట్‌లో ఉమ్మడి జిల్లా నుంచి 4వ తరగతి చదువుతున్న గిరిజన బాలికలు హాజరయ్యారు.మొత్తం 78 మంది విద్యార్థులు గాను వీరిలో బ్యాటరీ టెస్ట్‌లో మెరుగైన ఫలితాలు సాధించిన వారికి 2026-27 అకడమిక్ ఇయర్ లో 5వ తరగతి అడ్మిషన్లు కల్పించబడతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం కురుసం వెంకటేశ్వర్లు, ఖమ్మం ఏఎస్ఓలు శంకర్, బి.రాంబాబు భద్రాద్రి జిల్లా ఏఎస్ ఓ కే.వెంకట్ నారాయణ, స్పోర్ట్స్ స్కూల్ పీడీలు సిరోమణి, బాలసుబ్రహ్మణ్యం, కె. కృష్ణ, బి. మోతీలాల్, బి. హతీరాం, వీరాంజి, పీఈటీలు రాంబాబు, రవి, హైమ, కృష్ణ, కృష్ణవేణి, మయూరి, కోచ్‌లు నాగరాజు, ప్రియాంక, మరప్ప, జి. పాపయ్య వార్డెన్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గద్దల భారతీ పై వివక్షత చూపుతున్న అధికారులు

**- ప్రోటోకాల్ పాటించకుండా నా పదవిని నన్ను అవమాన పరుస్తున్నారు!**
**- ప్రోటోకాల్ పాటించకుండా అవమానపరిచిన అధికారులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి!**
**- తిరువూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు - దళిత మహిళ గద్దలభారతి ఆవేదన!**




**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.1**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దళిత మహిళ గద్దల భారతి ఆవేదన నేను మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిని ఎస్సీ మాదిగ కులానికి సంబంధించిన దానినని మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనకు నాకు తెలవకుండా నన్ను పిలవకుండా అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా నా పదవిని నన్ను అవమాన పరుస్తున్నారు ముఖ్యంగా ఆర్ అండ్ బి,ఎ.ఈ - డి.ఈ మహిళా అధికారులైనప్పటికీ నేను సాటి మహిళా ఎంపీపీ అయినా నన్ను మండలంలో జరుగుతున్న తారు రోడ్ల శంకుస్థాపనకు ఫోటో కాల్ ప్రకారం పిలవకుండా వారి ఇష్టం వచ్చినట్టుగా ప్రవర్తిస్తున్నారు ఎందుకు అధికారులు నాపై వివక్షత చూపుతున్నారు ప్రోటోకాల్ పాటించకుండా నాకు ఆహ్వానం పంపకుండా నన్ను అవమానపరిచిన అధికారులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని గద్దల భారతి ఎంపీపీ ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు

# నాగారంలో రెచ్చిపోతున్న అక్రమార్కులు.. నిమ్మకు నీరెత్తినట్లు మున్సిపల్ అధికారులు!

**- రాంపల్లి ప్రధాన రహదారి పక్కనే యథేచ్ఛగా అక్రమ షెడ్డు నిర్మాణం**
**- 'ప్రజావాణి'లో ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం**
**- అధికారులు లంచాలకు లొంగిపోయారని స్థానికుల బహిరంగ ఆరోపణ**








**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం మార్చి 31:**
ఘట్కేసర్ సర్కిల్ నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి శివారులో అక్రమ నిర్మాణాలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా, ఎటువంటి అనుమతులు లేకుండా ప్రధాన రహదారి పక్కనే ఒక భారీ అక్రమ షెడ్డు నిర్మాణం జరుగుతున్నా.. అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అండదండలతోనే ఈ అక్రమ ధందా సాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.ఫిర్యాదులు బుట్టదాఖలు.. నిర్మాణం పూర్తి!సదరు అక్రమ నిర్మాణం ప్రారంభ దశలో ఉన్నప్పుడే స్థానిక మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు అందాయి. అంతేకాకుండా, బాధ్యతాయుతమైన పౌరులు 'ప్రజావాణి' కార్యక్రమంలో కూడా ఈ అక్రమ షెడ్డుపై లిఖితపూర్వక ఫిర్యాదులు చేశారు. అయితే, అధికారులలో ఎలాంటి చలనం లేకపోవడంతో నిర్మాణం ప్రస్తుతం పూర్తి దశకు చేరుకుంది. ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి ఉంటే ఈ అక్రమ కట్టడం నిలిచిపోయేదని, కానీ అధికారులు కావాలనే కాలయాపన చేశారని ప్రజలు మండిపడుతున్నారు.లంచాల మత్తులో యంత్రాంగంక్షేత్రస్థాయి అధికార ులు అక్రమ నిర్మాణదారుల నుండి భారీగా లంచాలు తీసుకుని, వారికి సహకరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. "అనుమతులు లేని కట్టడాలను అడ్డుకోవాల్సిన అధికారులే అండగా నిలవడం దురదృష్టకరం. ప్రభుత్వ భూములు, రహదారి మార్జిన్లను కాపాడాల్సిన వారు మామూళ్ల మత్తులో మునిగిపోయారు" అని స్థానిక నివాసితులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఉన్నతాధికారులు స్పందించాలి ప్రజల డిమాండ్అక్రమ నిర్మాణా లకు సహకరిస్తున్న మరియు ఫిర్యాదులపై స్పందించని అధికాంులను తక్షణమే విధుల్లో నుండి తొలగించాలని స్థానికులు ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు. వెంటనే సదరు అక్రమ షెడ్డును కూల్చివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. లేనిపక్షంలో ఉన్నతాధికారుల కార్యాలయాల ముందు నిరసన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# ఈస్ట్ గాంధీనగర్‌లో అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షికోత్సవం

**- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**
**- వేడుకల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు**





**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం మార్చి 31:**నాగారం డివిజన్ పరిధిలోని ఈస్ట్ గాంధీనగర్ రోడ్ నెంబర్ 5లో వెలసిన శ్రీ వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సహిత ఉమామహేశ్వర దేవాలయం అష్టమ (8వ) వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలతో కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.శాస్త్రోక్తంగా విశేష పూజలువార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుండే ఆలయంలో వైదిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. స్వామివార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, శాంతి హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలు, తాజా పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.తరలివచ్చిన ప్రముఖులుఈ వేడుకలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులను, అతిథులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.కమిటీ పర్యవేక్షణభక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందించేలా ఇలాంటి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ ప్రతినిధులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మణికంఠ గౌడ్ ఆధ్వర్యం లో జనసేన పార్టీ వాల్ పోస్టర్ విడుదల





**మన మహా త్రి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్** నియోజకవర్గం. ఉమ్మడి మహబూబ్ నగర్ నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం జనసేనపార్టీ కార్యాలయం లో మక్తల్ నియోజకవర్గ పి ఓ సి.తెలంగాణ జనసేనపార్టీ రాష్ట్రయువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యం లో జనసైనికులు సమక్షంలో జనసేన పార్టీ వాల్ పోస్టర్ గోడ పత్రిక విడుదల చేయడం జరిగింది

ఈ వాల్ పోస్టర్ విడుదల ముఖ్య ఉద్దేశం ఏంటంటే మా అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు ఆయన ఆలోచనలు ముఖ్యంగ ఆయన యువత రాజకీయలోకి రావాలని ఎలాంటి లాభాపేక్ష లేకుండ ఒక మంచి యువతరాన్నీ సమాజం కోసం సేవ చేయాలని ఆయన ఎంతో కష్టపడుతున్నారు అందులో భాగంగా ఆయన అడుగు జాడల్లో నడవాలని జనసేన పార్టీ బలోపేతం దిశ గా గ్లాస్ గుర్తు మరియు పార్టీ సిద్ధాంతాలను ఇక్కడ స్థానికంగా ఉండే జనసేన పార్టీ ప్రతినిధి ని కూడా గ్రామ గ్రామ న అందరికీ తెలియజేసే విధంగా రానున్న స్థానిక ఎన్నికలు కావొచ్చు సార్వత్రిక ఎన్నికలు కావొచ్చు జనసేన పార్టీ బలోపేతం అయ్యి జనసేన పార్టీ అభ్యర్థుల గెలుపు దిశ గా తీసుకెళ్ళి సమాజానికి సేవ చేయడమే గ్లాస్ గుర్తు ను మరియు మా అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను జనసేన పార్టీ సిద్ధాంతాలను నియోజకవర్గ లో ప్రతి మండలశీ లో ప్రతి గ్రామం లో తీసుకెళ్లాలని వాల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఉప్పరి హన్మంతు రామన్ గౌడ్ గౌడి బాలు రెడ్డి భీంషేన్ ఉమేష్ గౌడి రవీంద్ర రెడ్డి కావాలి ప్రవీణ్ పీకే దండు గోపాల్ తిమ్మప్ప విజయ్ కుమార్ టీ పవన్ పాల్గొన్నారు

# పదవి విరమణ శుభాకాంక్షలు మరియు ఆహ్వానం

**హనుమకొండ జిల్లా మార్చ్ 30 మహతి న్యూస్ ప్రతినిధి:-**





గత 36 సంవత్సరాలుగా టీజీనపీడీసీల్ యందు వివిధ హోదాల్లో పనిచేస్తూ 31-03-2026 నాడు సీ ఈ /కమర్షియల్ గా పదవి విరమణ పొందుతున్న తేజవత్ సదర్ లాల్ కి ప్రత్యేక శు భాకాంక్షలు...... సదర్ లాల్ ఎస్టీ అసోసియేషన్ యందు అధ్యక్షులుగా, లైసెన్ ఆఫీసర్గా మరియు ఇప్పుడు రాష్ట్ర సలహాదారులుగా పనిచేయడం జరిగింది.... వారు మన ఎస్టీ అసోసియేషన్ కు ఎన్నెన్నో సేవలు అందించడం జరిగింది.... వారికి ఎస్టీ అసోసియేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ.....31-03-2026 నాడు కార్పొరేట్ ఆఫీస్ యందు నిర్వహిస్తున్న పదవి విరమణకు అన్ని జిల్లాల మరియు డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు మరియు గిరిజన ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.....హర్జీ నాయక్ కంపెనీ ప్రెసిడెంట్ అజ్మీర శ్రీరామ్ నాయక్ కంపెనీ సెక్రటరీ....

# ఏప్రిల్ 2న మక్తల్ పట్టణంలో జరిగే వీర హనుమాన్ విజయ శోభాయాత్రను విజయవంతం చేయండి

**బజరంగదళ్ జిల్లా సహ సంయోజక్ పసుపుల భీమేష్**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.** మక్తల్ పట్టణంలో తేదీ: 02-04-2025 గురువారం రోజు విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి శోభాయాత్ర మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ చౌరస్తా ఉమామహేశ్వర ఆలయం నుండి సాయంత్రము 5:00 నిమిషాలకు ప్రారంభమవుతూ చత్రపతి నగర్, యాదవ నగర్, బ్రాహ్మణవాడ,వాకిటి వీధి, గాంధీ చౌక్, ఆజాద్ నగర్ మీదుగా శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయం కు చేరుకుంటుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గౌరవ ప్రజా ప్రతినిధులు, పట్టణ వివిధ పార్టీల ప్రముఖులు, అధికారులు,అనధికారులు, వివిధ హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సంఘాల సభ్యులు, వివిధ భజన మండలీల సభ్యులు, వివిధ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. అదేవిధంగా గ్రామ గ్రామాన కూడ ఆంజనేయ స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి వీర హనుమాన్ విజయ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు.ఇట్టి



కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జట్ల హనుమంతు ప్రధాన కార్యదర్శి, నారాయణపేట జిల్లా సహ కార్యదర్శి భాస్కర్ రెడ్డి. పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న. బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ రాహుల్.సహా సంయోజక్ శివ. గోరక్ష ప్రముక్ అనిల్. మండల సంయోజక్ రామాంజనేయులు. నవీన్. పరశు రాం. బజరంగ్ దళ్ కార్యకర్తలు ఇతరతులు పాల్గొన్నార

# ముస్సిపల్ కార్మికులకు 22,750 రూపాయల వేతనం

## ఇవ్వాలి:సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా రమేష్ డిమాండ్.

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**



కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధి జరగాలి అంటే పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెంచి, కార్పొరేషన్ పాలక వర్గం ప్రత్యేక దృష్టి పెట్టాలి.మున్సిపల్ కార్మికులే కదా అని చిన్న చూపు చూస్తే, సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తాం.కమిషనర్, మేయర్ కు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రతులు, వినతి పత్రాన్ని సిపిఎం కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, సిఐటియు నాయకులు భూక్యా రమేష్,లిక్కి బాలరాజు, అంబాల దుర్గమ్మ తదితరులు అందజేశారు.

# శ్రీ విజయ విశ్వేశ్వర స్వామివారి హుండీ ఆదాయం లెక్కింపు

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పట్టణ మండలంలోని శ్రీ విజయ విశ్వేశ్వర స్వామివారి దేవస్థానంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. భక్తులు సమర్పించిన మొక్కులు, కానుకల హుండీలను ఈ రోజు విప్పి లెక్కించగా మొత్తం రూ.3,30,232/- ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఎన్. రజనీ కుమారి, కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి. శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది మరియు సేవా సమితి సభ్యులు మొత్తం 30 మంది పాల్గొన్నారు

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట

**రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్** నియోజకవర్గం.మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి 10 వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్న సందర్భంగా ఆర్టీసీ ఆధ్వర్యశీలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ..రాష్ట్రంలో ఎక్కడికి పోవాలనుకున్నా మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం ప్రజా ప్రభుత్వం కల్పించిందన్నారు. తెలంగాణ ఉద్యమం లో ఆర్టీసీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఉచిత ప్రయాణం చేసిన మహిళల డబ్బు ప్రభుత్వమే చెల్లించి ఆర్టీసీ కి జీవం పోసిందని స్పష్టం చేశారు.నారాయణపేట లో ఇప్పటివరకు 123 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీ కి చెల్లించిందని వెల్లడించారు. దీంతో నారాయణ పేట జిల్లా మహిళలు రోజుకు 12 లక్షలు ఆదా చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం డబ్బు చెల్లించడం ద్వారా ఆర్టీసీ ని బతికించుకోగలిగామ న్నారు.ప్రతిపక్షాలు ఉచిత బస్సు పై అవహేళన గా మాట్లాడుతున్నాయని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు చాలా డబ్బు ఆదా చేసుకున్నారని మంత్రి తెలియజేశారు.నిజం గడప దాటక ముందే అబద్ధం ఊరు తిరిగి వస్తుందని ప్రతిపక్షాలనుద్యేశించి ఎద్దేవా చేశారు.ఇంటిని నడిపే శక్తి ఉన్న మహిళలు దేన్నైనా సాధించగలరని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు,పెట్రోల్ బంక్ ల నిర్వహణ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. మహిళలను గౌరవిస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు మంత్రి వాకిటి శ్రీహరిగత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నారని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వచ్చాక వరి ని సిరి చేశామన్నారు. సన్న బియ్యం పండించిన రైతులకు మద్దతు ధర ఇవ్వడం తో పాటు బోనస్ ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. వాటిని సన్న బియ్యం గా మార్చి రేషన్ షాపుల ద్వారా ప్రతీ పేద వాడికి ఆరు కిలోల చొప్పున ఇస్తున్నామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ మానస హన్మంతు, నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ కలెక్టర్ శ్రీను, స్థానిక సంస్థల కలెక్టర్ ఫణీంద్ర,నారాయణపేట డిపో మేనేజర్ లావణ్య మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్. లో అంబలి, మజ్జిగ కేంద్రం ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.** మక్తల్ మున్సిపల్ కేంద్రంలో కొత్త సుగయ్య, రత్నమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి, మజ్జిగ కేంద్రాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. సేవా కార్యక్రమాలు చేస్తున్న ట్రస్ట్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మానస, కాంగ్రెస్ నేతలు గణేశ్, బాలకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళ అర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం మహా లక్ష్మి పథకం మొదటి వార్షిక సంవత్సరం పూర్తి చేసుకోవడంలో బాగంగా రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో విజయోత్సవ సంబరాలను నిర్వహించడం జరిగింది.





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహతి న్యూస్ మార్చి 31 ప్రతినిధి:-** మహిళ అర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం మహా లక్ష్మి పథకం మొదటి వార్షిక సంవత్సరం పూర్తి చేసుకోవడంలో బాగంగా రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో విజయోత్సవ సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ మహా లక్ష్మి పథకం పథకం ద్వారా ఇప్పటి వరకు 290.27 క్రోర్స్ మహిళ ప్రయాణికులు లబ్ది పొందారు. ఈ కారిక్రమంలో బాగంగా, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఆల్వాల్ సఖి సెంటర్ నందు జిల్లా స్టాయి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు మహిళ ప్రయాణికులను, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మరియు సమాఖ్య లీడర్స్ ని ఆహ్వానించడం జరిగింది. ఈ కారిక్రమములో మహిళ ప్రయాణికులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, సామాక్య లీడర్స్, పాల్గొని వారి యొక్క అనుభవాలను మరియు ఉచిత ప్రయాణం ద్వారా పొందుతున్న లబ్ధిని వివరించడం జరిగింది. ఈ కారిక్రమములో మహిళా, శిశు, దివ్యాంగుల ఒ వయోవృద్ధ సంక్షేమ శాఖ ఆధికారి , సీడీపీఓ లు, సూపర్ వైజర్స్, సఖి స్టాఫ్, డి డోబులేయు ఆఫీస్ స్టాఫ్, డీసీపీ యు స్టాఫ్, మరియు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.,

# మాధ్వార్. లో రూ.కోటితో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.** మక్తల్ మండలంలోని మాధ్వార్ గ్రామంలో ఉపాధి హామీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి వాకిటి శ్రీహరి భూమిపూజ చేశారు. రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న ఈ సీసీ రోడ్డు ద్వారా గ్రామ రూపురేఖలు మారుతాయని, గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజానాయకుడు పొంగులేటి పై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు:రేగళ్ల సర్పంచ్ లావుడ్య పూర్ణ

మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి



వట్టినాగులపల్లి సర్వే నెంబర్ 245 వ్యవసాయ భూమిలో జరుగుతున్న భూ వివాదానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, వారి కుమారుడికి గాని ఎలాంటి సంబంధం లేదని, రాఘవ కన్స్ట్రక్షన్స్ కు తాము ఏలాంటి డెవలప్మెంట్ అగ్రిమెంట్ చేయలేదని వట్టినాగులపల్లి యజమానులు స్పష్టంగా చెప్పున్నప్పటికీ బిఆర్ఎస్ నాయకులు కావాలనే విషప్రచారం చేస్తుండంపై రేగళ్ల పెద్ద తండా సర్పంచ్ లావుడ్య పూర్ణ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను చర్చించాల్సిన ప్రజా ప్రతినిధులు, చిల్లర వ్యక్తుల్లాగా ప్రవర్తిస్తు కేవలం కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి గారి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బ తీసేలా తప్పుడు ప్రచారం చేయడం మాజీ మంత్రులు కేటిఆర్, హరీష్ రావు ల అవగాహనా రాహిత్యానికి నిదర్శనం అన్నారు. అనవసర వివాదంలో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ని, రాఘవ కన్స్ట్రక్షన్స్ ని లాగి నిందారోపణలు చేస్తే బిఆర్ఎస్ నేతల ఇళ్లను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

## ప్రజల కోసం ప్రజా సమస్యలపై పని చేస్తాము అని డంబికాలు చెబుతున్న సామాజిక వేతలారా ! పార్టీల అధినేతలారా ! తంగేళ్ల బీడు సమస్య మీ కండ్లకు కనిపించడం లేదా?

**- తోటి సామాజిక వేతలను! ఇతరేతర పార్టీ నాయకులను!సూటిగా ప్రశ్నించిన**

**- ప్రతిపక్ష - ప్రజాపక్ష - సామాజికవేత్త - మెహర్ బాబా!**





మన మహతి ప్రతినిధి:భ్రమరాం తిరువూరు న్యూస్,ఏప్రిల్.1

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో మండల కేంద్రాలలో మేము నాయకులము, సామాజిక వేతలము,ప్రజల కోసము ప్రజా సమస్యల కోసమే మేము ఉన్నాము అంటున్న తోటి సామాజిక వేతలారా!తోటి జర్నలిస్టులారా!ఇతరేతర పార్టీ నాయకులారా! తిరువూరు నగర పంచాయతీ తంగెళ్ల బీడులో గత కొన్ని రోజులుగా జరుగుతున్న.ఈ అవినీతి అక్రమ గుడి కట్టడం పునర్ ప్రారంభలు మీ కండ్లకు కనిపించడం లేదా అని సూటిగా ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష,ప్రజాపక్ష,సామాజికవేత,మెహర్ బాబా గత కొన్ని సంవత్సరాల క్రితం ఆ తంగేళ్ల బీడు ఏరియాలో నివసిస్తున్నటువంటి అన్ని వర్గాల అన్ని కులాల పేద ప్రజలకు వారి పిల్లలకు భవిష్యత్తు కోసం ముందుగానే మంచి ఆలోచనతో రానున్న ఫ్యూచర్లో ముందుచూపుతో ప్రభుత్వాలు కేటాయించిన భూమిని గత ప్రభుత్వాలు.ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యం వహించి అభివృద్ధి లేకుండా చేసిన నేపథ్యంలో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం హాయములోనే పేద ప్రజలకు కేటాయించిన ఆ భూమిపై కొందరు తెలుగుదేశం పార్టీ నాయకుల కన్ను పడి కబ్జా చేసి అక్రమంగా గుడి నిర్మిస్తున్న నేపథ్యంలో 2016,లోనే – కలెక్టర్,రెవెన్యూ అధికారుల దృష్టిలో పెట్టి ఒక ప్రతిపక్ష,సామాజిక వేతగా అక్రమ కట్టడాన్ని అరికట్టిన మెహర్ బాబా మరలా అదే తరహాలో ఈరోజు ఈ కూటమి ప్రభుత్వంలో అక్రమ కట్టడాన్ని పునర్నిర్మాణ పేరుతో వేలుకు వేల రూపాయలు డొనేషన్లు ఇస్తూ ఉంటే తిరువూరు నియోజకవర్గ మండలాల్లో ఉన్నటువంటి సామాజిక వేత్తలకు ఇతరేతర పార్టీ నాయకులకు ఈ విషయము కనిపించడం లేదంటే ఈరోజు ప్రతి సామాజిక కార్యకర్త సిగ్గుతో తలదించుకోవాలని సామాజిక వేత మెహర్ బాబా ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కొంతమంది విలేకరులు మేము తోపులము తురుములము,మాదే పత్రిక,మాదే ఛానల్ లో,మమ్మల్ని మించిన తోపుల్లేరు అంటున్న!ఈ జర్నలిస్టు మిత్రులకి ఈ వార్తలు కనిపించడం లేదా ? లేక ఈ వార్త మీ కలముతో రాస్తే మీ ఛానల్ లో ఈ గళం వినిపిస్తే మీకు వచ్చే ఆదాయానికి ఎక్కడన్నా గండి పడుతుందా?మరి ఎందుకు ఈ అవినీతి అక్రమ నిర్మాణంపై ఏ ఒక్క జర్నలిస్ట్ గళం విపటం లేదు,పత్రికలో రాయడం లేదు,సోషల్ మీడియా గొంతు మూగ పోయిందా ? అని సామాజిక వేత,జై భీమ్ జర్నలిస్ట్ సూటిగా ప్రశ్నించారు! తిరువూరు నియోజకవర్గ మండల కేంద్రాలలో ప్రజల కోసం పనిచేస్తున్న సామాజిక వేతలు,ఇతరేతర పార్టీ వేతలు,జర్నలిస్టులు తక్షణమే స్పందించి తిరువూరు నియోజకవర్గానికి తిరువూరు మండల కేంద్రంగా ఉన్నటువంటి!తిరువూరు తంగళ్లబిడు లో జరుగుతున్న ఈ అవినీతి అక్రమ గుడి పునర్ నిర్మాణ పై స్పందించి దీని వెనక ఏమి జరుగుతుందో తక్షణమే ప్రతి ఒక్కరూ ప్రభుత్వ దృష్టికి ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని!ఒక ప్రతిపక్ష,ప్రజాపక్ష నేతగా,ఒక సామాజిక వేతగా,ఒక జర్నలిస్టుగా విజ్ఞప్తి చేస్తూ ఉన్నాను!

## టీఎన్జీవోస్ కేంద్ర సంఘం కేంద్ర సంఘం ఉపాధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన రామునాయక్

**హైదరాబాద్ జిల్లా మార్చి 31 మహతి న్యూస్ ప్రతినిధి:-**



టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఉపాధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవమైనందున బంజారా ఆణిముత్యం నిరంతరం ప్రజాసేవ అందిస్తూ సంఘం కోసం అనునిత్యం కృషి చేస్తూ ఏకగ్రీవంగా ఎన్నికైనందున బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీ ఎన్ నాయక్ బృందం, అర్పిత నాయక్, అనసూయ, రామన్న నాయక్, భర్తీయా నాయక్, లక్ష్మణ్ నాయక్, జవహర్లాల్ నాయక్, భూక్య శ్రవణ్ కుమార్, రాజు నాయక్, హేమా నాయక్, రమేష్, కిషన్ నాయక్, వీరన్న నాయక్, మొదలైన నాయకులు రాములు నాయక్ కు అభినందనలు శుభాకాంక్షలు తెలపడం జరిగింది....

## రేషన్ కార్డు దారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి తెలిపారు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహతి న్యూస్ మార్చి 31 ప్రతినిధి:-**



మెడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని రేషన్ కార్డు దారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి తెలిపారు.

జిల్లాకు సంబంధించి 6,45,442 రేషన్ కార్డులలో నమోదైన 22,17,063 లబ్ధిదారులకు, ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు అవసరమైన మొత్తం 39,360,154 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.జిల్లాలోని 6 ఎంఎల్ఎస్ (ఎం ఎల్ ఎస్) పాయింట్ల ద్వారా బియ్యాన్ని ఫెయిర్ ప్రైస్ షాపులకు సరఫరా చేసి, అక్కడి నుండి లబ్ధిదారులకు సకాలంలో పంపిణీ చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టబడ్డాయి.లబ్దిదారులు ఏప్రిల్ 1వ తేదీ నుండి తమకు సంబంధించిన ఫెయిర్ ప్రైస్ షాపుల ద్వారా ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని పొందవచ్చని తెలిపారు. రేషన్ కార్డు మరియు ఆధార్ వివరాలతో హాజరై బియ్యాన్ని సులభంగా పొందాలని సూచించారు.

పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు అమలు చేయబడుతున్నాయి.

అదేవిధంగా, ఎక్కడైనా అక్రమాలు, అదనపు వసూళ్లు లేదా ఇతర సమస్యలు తలెత్తిన పక్షంలో సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి...

## కనకం పున్నం చందర్ ఉద్యోగ పదవి విరమణ అభినందన సభ...




హనుమకొండ జిల్లా మార్చి 31 మహతి న్యూస్ ప్రతినిధి:-37 సమ్మత్సరాలు జీవశాస్త్ర ఉపాధ్యాయూనిగా పని చేస్తు 30/3/2026 రోజున పదవి విరమణ చేయడం జరిగింది ఈ ప్రోగ్రామ్ కీ ముఖ్యఅతిధిగా బి రవి కుమార్ ఎం ఈ ఓ మాట్లాడుతూ పున్నం చందర్ మృధుస్వభావి, నీగర్వి, నీస్వార్థపారుడు, పర్వతగిరి, ఛాన్నారోపేట్, నెక్కొండ, మండలాలలో పనిచేయడం జరిగింది బావి



జీవితం, బాగుండాలని కోరుకోవడం జరిగింది అభినందనసభలో చంద్రుగొండ ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు కె కృష్ణారావు , ఎల్ సునీల్ , వి శ్రీనాథ్ , సరిత , మమత , పవన్ కుమార్ , రంజిత్ కుమార్, అనిత పాల్గొనడం జరిగింది పాఠశాల ఉపాధ్యాయులు మెమోంటు, శాలువతో సన్మానం చేయడం జరిగింది, ప్రశంశ పత్రం సమర్పించడం...

## పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయునికి ఘన సత్కారం:గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హాథీరామ్ నాయక్

మన మహతి న్యూస్ టేకులపల్లి

టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మెరుగు శ్రీనివాసరావు పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హాథీరామ్ నాయక్ శాలువా, బోకేతో శ్రీనివాసరావును సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 35 సంవత్సరాల పాటు అనేక మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ సమాజానికి విద్యావంతులుగా తయారు చేసిన సేవలు అమూల్యమని కొనియాడారు. శ్రీనివాసరావు శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో గడవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మోహనరావు, రంగారావు, చందర్ సింగ్, సురేష్, రవీందర్, శేఖర్, సీతమ్మ, భారతి, పార్వతి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## భవిత కేంద్రాలు, దివ్యాంగ పిల్లల మరుగుదొడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలి: ఎస్.కె. సైదులు







మన మహతి న్యూస్, భద్రాచలంభద్రాచలం మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్మాణంలో ఉన్న దివ్యాంగ విద్యార్థుల మరుగుదొడ్లను జిల్లా విద్యాశాఖ సమ్మిళిత విద్య సమన్వయకర్త ఎస్.కె. సైదులు పరిశీలించారు. అదే ప్రాంగణంలోని భవిత కేంద్రాన్ని సందర్శించి పూర్తయిన మరమ్మత్తు పనులను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లల మరుగుదొడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఇంజినీరింగ్ అధికారులు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు.ఈ సందర్శనలో జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ ఏ. నాగరాజుశేఖర్, ఎంఇఓ రమ, ప్రత్యేక విద్య ఉపాధ్యాయురాలు పద్మావతి పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల పని వేళల్లో మార్పులు.. సెలవుల్లో అదనంగా కొత్త బాధ్యతలు.



**హైదరాబాద్, మార్చి 31:** రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల (ూఅస్త్రుఅఝుఎఖ జవత్తీవం) నిర్వహణపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ నెలలో అంగన్వాడీ కేంద్రాలను హాఫ్ డే పద్ధతిలో నిర్వహించేందుకు అనుమతించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 30 వరకు అంగన్వాడీ కేంద్రాలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం12.30 గంటల వరకు పనిచేస్తాయి. మే 1 నుంచి మే 31 వరకు అంగన్వాడీ పిల్లలకు వేసవి సెలవులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంగన్వాడీ పిల్లలతో పాటు టీచర్లు హెల్పర్లకు సెలవులు మంజూరు చేశారు.అయితే, సెలవుల సమయంలో అంగన్వాడీ సిబ్బంది కొన్ని బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. పిల్లలకు సరుకులును ఇంటికి (౧౨=) పంపిణీ చేయాలి. 0–-5 సంవత్సరాల పిల్లల్లో అభివృద్ధి సంబంధిత లోపాలను ముందుగానే గుర్తించేందుకు ఇంటింటి సర్వేలు నిర్వహించాలి. ప్రీ–స్కూల్లో పిల్లల నమోదు. డ్రాప్ఔట్ అయిన పిల్లలను మళ్లీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్చే విధంగా చర్యలు చేపట్టాలి.వేసవి సెలవుల్లో అంగన్వాడీ సిబ్బంది తాము నిర్వహించిన కార్యకలాపాలపై సమగ్ర నివేదిక సమర్పించాలి. ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు జరిగే 'చైల్డ్ సేఫ్టీ వీక్', మే 25 నుంచి మే 30 వరకు నిర్వహించే 'వుమెన్ థీమ్ వీక్' కార్యక్రమాల్లో అంగన్ వాడీ సిబ్బంది పాల్గొనాలని మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనితా రామచంద్రన్ ఉత్తర్వులు జారీ చేశారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com